
# సాక్షి
# విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 3 । సెప్టెంబర్ । 2023






### తెలంగాణ గవర్నర్‌కు స్వాగతం
గన్నవరం: తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు శనివారం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. కృష్ణా కలెక్టర్ పి.రాజాబాబు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.



### సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 523.50 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్‌ఎల్‌బీసీకి 450 క్యూసెక్కులు విడుదలవుతోంది.



### గంగానమ్మ గ్రామోత్సవం
బంటుమిల్లి: గ్రామంలో గంగానమ్మ గ్రామోత్సవం శనివారం జరిగింది. కళాకారుల డప్పు నృత్యాలు, కేరళ వాయిద్యాలు, బేతాళ అలంకారాలు, గరగ నృత్యాలు అలరించాయి.

## న్యూస్‌రీల్

### పింఛన్ కానుక 91.39 శాతం పంపిణీ



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో వైఎస్సార్ పింఛన్ కానుక రెండో రోజు సాయంత్రానికి 91.39 శాతం మేర పంపిణీ జరిగింది. జిల్లాలో మొత్తం 2,30,662 మంది లబ్ధిదారులు ఉన్నారు. శనివారం సాయంత్రానికి 2,10,803 మందికి నగదు అందింది. జిల్లాలో అత్యధికంగా జి.కొండూరు మండలంలో 96.09 శాతం, ఇబ్రహీంపట్నంలో 94.77 శాతం, విజయవాడ రూరల్ మండలంలో 93.19 శాతం, కంచికచర్లలో 92.82 శాతం, విజయవాడ అర్బన్‌లో 92.65 శాతం మేర పంపిణీ జరిగింది.

### నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన భక్తులు రూ.లక్ష విరాళం సమర్పించారు. విజయవాడ కామకోటినగర్‌కు చెందిన హరినాథ్, ప్రభావతి శనివారం దుర్గమ్మ దర్శనానికి వచ్చారు. నిత్యాన్నదానానికి రూ.1,00,116 విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితుల ఆశీర్వచనం అనంతరం దాతలకు చైర్మన్ రాంబాబు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యుడు కట్టా సత్తెయ్య పాల్గొన్నారు.

### ఖైదీలకు ప్రత్యేక వైద్య శిబిరం



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఖైదీల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు జిల్లా కారాగారంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కారాగార పర్యవేక్షకుడు హంసపాల్ తెలిపారు. వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను అందజేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా కారాగారంలో ఖైదీలకు రెండు రోజులపాటు నిర్వహించనున్న ప్రత్యేక వైద్య శిబిరాన్ని హంసపాల్ శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖైదీలకు హెచ్ఐవీ, టీబీ, సిఫిలిస్, హెపటైటిస్ బీ, సీ, రక్తపోటు, మధుమేహం, దంత, కంటి పరీక్షలు చేస్తారని తెలిపారు. ప్రభుత్వ వైద్యులతో పాటు ప్రముఖ వైద్యనిపుణుల సహకారంతో ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి సూచనల మేరకు అవసరమైన మందులు, కళ్లజోళ్లు ఉచితంగా పంపిణీ చేస్తామని వివరించారు. ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరి, నాకో ప్రతినిధులు రాజేంద్ర ప్రసాద్, భారతి, అడిషనల్ డైరెక్టర్ నవీన్ కుమార్, డీపీఎం ప్రశాంతి, డీఐఎస్ ముకేష్ జనబంద్, సాతి ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సాహిఫా అంజుమ్, మెడికల్ మేనేజర్ శ్రీకాంత్, జైలర్లు ఎస్.గణేష్, సీహెచ్ వేణు, డెప్యూటీ జైలర్లు పి.ప్రభుకుమార్, బి.గోపయ్య, డాక్టర్ రోషన్ మియాన్, కారాగార సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్నకు నీరాజనం

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు
- పలు సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాల నిర్వహణ



వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, మేయర్ భాగ్యలక్ష్మి, దేవినేని అవినాష్ తదితరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జలయజ్ఞ ప్రదాత, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మహానేత విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా వ్యాప్తంగా అన్నదానం, రక్తదానం, వస్త్రదానం, రోగులకు పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించి, వైఎస్సార్ స్ఫూర్తిని కొనసాగించారు.

- విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజ, బెల్లం దుర్గ పాల్గొని మహానేతకు నివాళులర్పించారు. పలు డివిజన్లలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని పోలీసు కంట్రోల్ రూం సమీపంలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, కార్పొరేటర్లు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, డైరెక్టర్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నియోజకవర్గంలోని పలు డివిజన్లలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. 58వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లో డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఏపీ ఎస్ఎఫ్‌సీ చైర్మన్ పూనూరు గౌతంరెడ్డి ఆధ్వర్యంలో సత్యనారాయణపురంలోని వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కార్యాలయం వద్ద వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం జరిగింది.
- విజయవాడ తూర్పు నియోజకవర్గంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పలు చోట్ల మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 5, 17, 18, 22 డివిజన్లలో అన్నదానం, చీరల పంపిణీ, 20వ డివిజన్‌లో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు పలువురు పాల్గొన్నారు.
- నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో మహానేత వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు వాడవాడలా జరిగాయి. ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పాల్గొని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.
- తిరువూరు నియోజకవర్గంలో జరిగిన వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రక్షణనిధి పాల్గొన్నారు. గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండలాల్లో వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.
- జగ్గయ్యపేట నియోజకవర్గంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వాడవాడలా జరిగింది. పెనుగంచిప్రోలు, వత్సవాయి జగ్గయ్యపేట మండలాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జగయ్యపేటలో ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- మైలవరం నియోజకవర్గ పరిధిలోని ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, రెడ్డిగూడెం, విజయవాడ రూరల్ మండలాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు గ్రామగ్రామానా ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పాల్గొని మహానేత విగ్రహాల వద్ద నివాళులర్పించారు. ఆయా మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు పాల్గొన్నారు.
- పెనమలూరు నియోజకవర్గం అంతటా మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు. పోరంకి బీజేఆర్ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, పెనమలూరు, పామర్రు ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, కైలే అనిల్‌కుమార్ పాల్గొని వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాల్లో వాడవాడలా ప్రజలు స్వచ్ఛందంగా వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు.
- గన్నవరం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ కార్యాలయం, నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మహానేత వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. ఏఎంసీ చైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి, ఎంపీపీ అనగాని రవి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తోట వెంకయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



వీరులపాడు మండలం జుజ్జూరులో వైఎస్సార్ చిత్రపటాలతో ట్రాక్టర్ ర్యాలీ



పోరంకిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు పార్థసారథి, అనిల్‌కుమార్

## డీఎంహెచ్ఓ అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు

- విధుల్లో లేని సిబ్బందికి షోకాజ్ నోటీసులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఎన్టీఆర్ జిల్లాలోని 24 గంటలు పనిచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని శుక్రవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వైద్య ఆరోగ్యశాఖలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో భాగంగా 24 గంటలూ ప్రసూతి సేవలు అందుబాటులో ఉండేలా చర్య తీసుకున్నారు. పీహెచ్‌సీల సిబ్బంది విధులను పరిశీలించేందుకు డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు చేశారు. శుక్రవారం రాత్రి 10.40 గంటల సమయంలో రాజుగూడెం పీహెచ్‌సీని తనిఖీ చేశారు. అనంతరం రాత్రి 11.21 చౌటపల్లి పీహెచ్‌సీ, అర్ధరాత్రి 12.10 గంటలకు ఎ.కొండూరు పీహెచ్‌సీని తనిఖీ చేసి, సిబ్బంది హాజరు పట్టీలను పరిశీలించారు. రాజుగూడెం, చౌటపల్లి పీహెచ్‌సీల్లో స్టాఫ్ నర్సులు విధుల్లో లేరని గుర్తించి వారికి, సంబంధిత మెడికల్ ఆఫీసర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పీహెచ్‌సీల్లో ప్రసూతి ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయనే నమ్మకం కలిగించాలని వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు.



అర్ధరాత్రి పీహెచ్‌సీల్లో తనిఖీలు చేస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని

## ఆరోగ్య సమాజంలో నర్సుల పాత్ర కీలకం

గన్నవరం రూరల్: ఆరోగ్య సమాజ నిర్మాణంలో నర్సుల పాత్ర కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. చినఅవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల ఆవరణలో ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏపీ బ్రాంచ్, స్టూడెంట్ నర్సెస్ అసో సియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల సదస్సు శనివారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్రీడలు, పెయింటింగ్, డ్యాన్స్ పోటీలు, ఫ్యాషన్ షో విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్రంలోని 60 నర్సింగ్ కాలేజీలు, నర్సింగ్ స్కూళ్ల నుంచి రెండు వేల మంది విద్యార్థులు, 150 మంది టీఎన్ఏ మెంబర్లు పాల్గొన్నారు. 30వ రాష్ట్ర సదస్సును ఘనంగా నిర్వహించి నర్సింగ్ విద్యార్థుల సాధికారత, అవకాశాలు, సవాళ్లు అంశంపై చర్చించేందుకు వేదికను ఇచ్చిన డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ది ట్రైన్డ్ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రొఫెసర్ షంషేర్ బేగం, సెక్రటరీ ప్రొఫెసర్ కె.సుశీల, ఎస్ఎన్ఏ అడ్వైజర్ డాక్టర్ సత్యవతి, చినఅవుటపల్లి డాక్టర్ సి.శోభనాద్రి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.వందన పాల్గొన్నారు.



ఫ్యాషన్ షోలో నర్సింగ్ విద్యార్థులు

## వరలక్ష్మి వ్రతానికి నేటి నుంచి దరఖాస్తుల జారీ

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో ఈ నెల ఎనిమిదో తేదీన నిర్వహించే ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలకు ఆదివారం నుంచి దరఖాస్తులు జారీ చేస్తామని ఆలయ ఈఓ భ్రమరాంబ తెలిపారు. మధ్యాహ్నం నుంచి మహామండపం నాల్గో అంతస్తులోని ఫెస్టివల్ విభాగంలో ఈ దరఖాస్తులు లభిస్తాయని పేర్కొన్నారు. మహా మండపం ఆరో అంతస్తులో ఉత్సవమూర్తి వద్ద ఎనిమిదో తేదీ ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు నిర్వహించే ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో 500 మందిని అనుమతిస్తామని పేర్కొన్నారు.

## 5న ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఉమ్మడి కృష్ణా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయివేటు కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల ఐదో తేదీన విజయవాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలోని జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి డాక్టర్ డి.విక్టర్‌బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. యాక్సిస్ బ్యాంక్‌లో హోమ్‌లోన్ ఎగ్జిక్యూటివ్స్, నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్‌లో టెలి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ -15 ఖాళీలు, హైటెక్ ప్రింట్ సిస్టమ్స్ లిమిటెడ్‌లో 13 ఖాళీలు, సంధ్య ఆక్వా ఎక్స్‌పోర్ట్ ప్రయివేట్ లిమిటెడ్‌లో ప్రొడక్షన్ అండ్ క్వాలిటీ కంట్రోల్-2 ఖాళీలు, ఫ్లిప్‌కార్ట్‌లో ఇన్వెంటరీ ఎగ్జిక్యూటివ్స్-200 ఖాళీలు, సీనియర్ అసిస్టెంట్-250 ఖాళీలు, డీ-మార్ట్‌లో సేల్స్ అసోసియేట్-300 ఖాళీలు, అపోలో హోమ్ హెల్త్ కేర్ లిమిటెడ్‌లో హోమ్ కేర్ నర్సులు, హోమ్ కేర్ నర్సింగ్ అసిస్టెంట్స్, పేషెంట్ కేర్ అసిస్టెంట్స్-50 ఖాళీలు భర్తీ చేయడానికి ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆయా కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తారని వివరించారు. ఆసక్తి ఉన్న వారు ఐదో తేదీ లోగా ఎన్‌సీఎస్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోలేని వారి కోసం జాబ్‌మేళా వద్ద అయినా వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఐదో తేదీ ఉదయం పది గంటల నుంచి జాబ్‌మేళా జరుగుతుందని, అభ్యర్థులు బయోడేటా, సర్టిఫికెట్లతో హాజరు కావాలని పేర్కొన్నారు.

## అంతర్‌జిల్లాల ఫుట్‌బాల్ టోర్నీకి జిల్లా జట్టు

కంకిపాడు: అంతర్‌జిల్లాల ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌నకు కృష్ణాజిల్లా జట్టు శనివారం అనంతపురం బయలుదేరి వెళ్లింది. ఫుట్‌బాల్ అసోసియేషన్ మేనేజర్ అనిల్‌కుమార్, పి.దుర్గాప్రసాద్, పీఈటీ రాజు జిల్లా జట్టు ప్రతినిధులైన యార్లగడ్డ నిరుపమ, సాయల బాలదుర్గ, జి.సుప్రియ, పంతగాని వర్షిణి, సమీనా బేగం, మురపాల అక్షయ, బాపట్ల రమ్య, చిప్పల రమ్యశ్రీ, యర్రజొన్నల నాగదివ్య, పెద్దపాటి సాయి శశిక, టి.సాయి, దర్శిక, మద్విత, షేక్ పర్వీన్, భువనేశ్వరిని అభినందించారు. అంతర్ జిల్లాల చాంపియన్‌షిప్‌లో సత్తాచాటాలని ఆకాంక్షించారు.

## అందుబాటులో 16,775 టన్నుల యూరియా

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 16,775 టన్నుల యూరియా అందుబాటులో ఉందని పేర్కొన్నారు. జిల్లాలో వరి, పత్తి, మిరప, మొక్కజొన్న సాగుచేసే రైతులు ప్రస్తుతం ఎరువులను వినియోగిస్తున్నారని వివరించారు. ప్రస్తుతం హోల్‌సేల్ డీలర్ల వద్ద 2,858 టన్నులు, రిటైల్ డీలర్ల వద్ద 9,405 టన్నులు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల వద్ద 2,193 టన్నులు, రైతు భరోసా కేంద్రాల్లో 2,319 టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు రైతులు తమ పొలాలకు 77,740 టన్నుల యూరియా వినియోగించారని పేర్కొన్నారు. ఈ నెలలో రైతులకు 5,338 టన్నుల యూరియా అవసరం 16,775 టన్నులు అందుబాటులో ఉందని వివరించారు. యూరియాను ప్రభుత్వం నిర్దేశించిన ధర కన్నా ఎక్కువకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధిక ధరకు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే రైతులు స్థానిక మండల వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ ఢిల్లీరావు ఆ ప్రకటనలో సూచించారు.

## కృష్ణా వర్సిటీని సందర్శించిన ఎస్ఎస్‌సీ బృందం



అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లతో వీసీ జ్ఞానమణి

కోనేరుసెంటర్(మచిలీపట్నం): స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ)- 2021 ద్వారా అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లుగా ఎంపికై కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న 37 మంది శనివారం కృష్ణా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ అండ్ పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో తొమ్మిది వారాల పాటు జరగనున్న ట్రెనింగ్ ప్రోగ్రాం 'విలేజ్ అటాచ్‌మెంట్, భారత్ దర్శన్'లో భాగంగా వారు యూనివర్సిటీకి వచ్చారు. యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ డి.సూర్యచంద్రరావు, బిజినెస్ మేనేజ్‌మెంట్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ సీహెచ్.జయశంకర ప్రసాద్ యూనివర్సిటీకి సంబంధించిన వివిధ విభాగాలు, పరిపాలనా అంశాలు, పద్ధతులు, చట్టాలు, మేనేజ్‌మెంట్‌లో ప్రిన్సిపుల్స్, ప్రాక్టీసెస్, ఫంక్షన్స్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అసిస్టెంట్ ఆఫీసర్లకు అవగాహన కలిగించారు.

యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జి.జ్ఞానమణి మాట్లాడుతూ.. దేశ నిర్మాణం, శాసనాల రూప కల్పనలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు ముఖ్య భూమిక పోషించాలన్నారు. అందు కోసం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జడ్జి జయసూర్య, బయో టెక్నాలజీ, బయో సైన్సెస్ అధ్యాపకుడు డాక్టర్ పి.వి.బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.




శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

యన్.టి.ఆర్. జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93929 17733 కు ఫిర్యాదు చేయండి..
ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే..

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

| నియోజకవర్గం పేరు | టన్ను ఇసుక ధర | నియోజకవర్గం పేరు | టన్ను ఇసుక ధర |
|---|---|---|---|
| విజయవాడ వెస్ట్ | రూ.645/- | జగ్గయ్యపేట | రూ. 755/- |
| విజయవాడ సెంట్రల్ | రూ.645/- | తిరువూరు | రూ. 835/- |
| విజయవాడ ఈస్ట్ | రూ.725/- | మైలవరం | రూ. 745/- |
| నందిగామ | రూ.680/- | | |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

03-09-2023

# భూముల రీ సర్వే వేగవంతం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియ వేగవంతం చేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డికి వివరించారు. భూముల రీ సర్వే పై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్‌లో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో మొదటి దశలో 14 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి చేశామన్నారు. ఆయా గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్, భూ హక్కు పత్రాలు పంపిణీ పూర్తి చేశామన్నారు. రెండో దశలో 31 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను చేపట్టామని, ఆయా గ్రామాల్లో రీసర్వే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇందుకు సంబంధించి 13 నోటిఫికేషన్, డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ జారీ చేశామన్నారు. ఇందులో మిగిలిన గ్రామాల్లో కూడా స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మూడవ దశ భూముల రీసర్వేలో భాగంగా జిల్లాలోని 100 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్, వ్యాలిడేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. నిర్దేశిత గడువు డిసెంబర్ 31వ తేదీ నాటికి పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ డాక్టర్ పి.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

NOTIFICATION RELEASED
SBI APPRENTICES | 6160 VACANCIES
Last Date : 21-9-2023
Qlf: Any Graduate, Age: 20-28 years
EXAM : OCT / NOV - 2023
Batches on 9-9-2023 (6.30 am - 9.30 am)
Sreedhar's® COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Ph 2438383, 2441177, 9392668899
www.sreedharscce.com

WE'RE HIRING
Career Opportunities with Client of Master Mind Consultancy hiring for their Logistics business unit.
Supply Development Executive
Field Supply experience in small/medium fleet onboarding for Full Truck business. Visiting transport hubs/ mandis/ parking lots for Truck sourcing. Only required with prior vehicle supply onboarding experience, rates, market fluctuation & should be aware of Truck owners/ Transporters in the Region. Candidates Experienced in Sourcing Fleet Owners is Preferred.
Exp & Qualification
12th Pass, Diploma/Any Graduate Minimum 2 years of Vehicle Supply Onboarding for Full Truck Business – (OPEN/CLOSE/TRAILER)
Location :- Vijaywada/ Coimbatore/ Hyderabad/ Chennai/ Bangalore/Ludhiana/ Gurgaon/ Delhi/ Noida/ Lucknow/ Ambala/Guwahati/Jaipur/ Mumbai/ Pune/ Indore/Nagpur
For More Information Contact
Email resume to siddhika@mmcindia.biz

## రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపీపీకి తీవ్రగాయాలు

కంకిపాడు: రోడ్డు ప్రమాదం ఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. ఎస్ఐ కె.సుధాకర్ కథనం మేరకు... ఉయ్యూరు మండలం పెద ఓగిరాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ భీమవరపు పిచ్చిరెడ్డి, మరో వ్యక్తితో కలిసి కంకిపాడు సమీపంలోని అయానా ఫంక్షన్ హాల్‌లో వేడుకకు హాజరయ్యారు. ఫంక్షన్ అనంతరం ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా పునాదిపాడు ఫ్లై ఓవర్ సమీపంలో వెనుకగా వస్తున్న బైక్ ఢీకొంది. ఘటనలో భీమవరపు పిచ్చిరెడ్డి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడు విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి వర్గాల సమాచారంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

## కాలువలో దూకి వృద్ధుని ఆత్మహత్య

కంకిపాడు: కాలువలో దూకి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఉప్పలూరు వద్ద శనివారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం... మండలంలోని గొడవర్రు గ్రామానికి చెందిన తెనాలి మల్లికార్జునరావు (80) తన భార్యతో కలిసి గొడవర్రు గ్రామంలో నివాసం ఉంటున్నాడు. కొద్ది సంవత్సరాలుగా బీపీ, షుగరుకు వైద్యం చేయించుకుంటున్నాడు. మల్లికార్జునరావు శనివారం ఉదయం ఆసుపత్రి ఫైల్ తీసుకుని ఇంటి నుంచి వెళ్లాడు. ఉప్పలూరు రైవస్ కాలువ వద్ద ఫైల్ పెట్టి కాలువలో దిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఫైల్‌పై ఉన్న ఫోన్ నంబర్ల ఆధారంగా కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. ఆదివారం ఉదయం గాలింపు చర్యలు చేపడతామని చెప్పారు.

# దశమి నాడు సాయంత్రమే తెప్పోత్సవం

- 20న మూలా నక్షత్రం-సరస్వతీదేవి అలంకారం
- 23 ఉదయం 10:30కే పూర్ణాహుతితో ఉత్సవాలు పరిసమాప్తి



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): అధిక, నిజ శ్రావణం నేపథ్యంలో తిథులను అనుసరించి ఈ ఏడాది 9 అలంకారాలలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారని ఆలయ అర్చక సంఘం, వైదిక కమిటీ పేర్కొంది. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై అక్టోబర్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు దసరా నవ రాత్రోత్సవాలు జరగనున్నట్లు శుక్రవారం ప్రకటించిన విషయం విదితమే. 9 రోజుల పాటు అమ్మవారు 9 విశేష అలంకారాలలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 15వ తేదీ ఆదివారం ఉదయం దుర్గమ్మకు స్నపనాభి షేకం, విశేష అలంకరణ, పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 9 గంటలకు దర్శనం ప్రారంభమవుతుంది. 20వ తేదీ శుక్రవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరిస్తారు. తెల్లవారుజామున రెండు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఇక 23వ తేదీ విజయ దశమిని పురస్కరించుకుని ఉదయం 10: 30 గంటలకు పూర్ణాహుతితో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయి. సాయంత్రం శ్రీదుర్గా మల్లేశ్వర స్వా మి వార్లు హంస వాహనంపై పవిత్ర కృష్ణానదిలో తెప్పోత్సవంపై నదీ విహారం చేయనున్నారు.

### ఏ రోజు ఏ అలంకారం

| | | |
|---|---|---|
| అక్టోబర్ 15 | : | శ్రీబాలా త్రిపుర సుందరీదేవి |
| అక్టోబర్ 16 | : | శ్రీగాయత్రిదేవి |
| అక్టోబర్ 17 | : | శ్రీఅన్నపూర్ణాదేవి |
| అక్టోబర్ 18 | : | శ్రీమహాలక్ష్మీదేవి |
| అక్టోబర్ 19 | : | శ్రీలలితా త్రిపురసుందరీదేవి |
| అక్టోబర్ 20 | : | శ్రీ సరస్వతిదేవి |
| అక్టోబర్ 21 | : | శ్రీ దుర్గాదేవి |
| అక్టోబర్ 22 | : | శ్రీ మహిషాసురమర్ధినిదేవి |
| అక్టోబర్ 23 | : | శ్రీరాజరాజేశ్వరిదేవి |

# దోపిడీ కేసులో నిందితుల అరెస్టు

గన్నవరం: ఓ వ్యక్తిపై చాకుతో దాడిచేసి అతని వద్ద ఉన్న ఆరు ఉంగరాలను, సెల్‌ఫోన్‌ను అపహరించుకుపోయిన నలుగురు నిందితులను గన్నవరం పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ జయసూర్య కేసు వివరాలను వెల్లడించారు. మండలంలోని గొల్లనపల్లికి చెందిన దొండపాటి సుబ్బారావు గత నెల 28వ తేదీ సాయంత్రం గ్రామ శివారులోని మామిడి తోటకు వెళ్లారు. ఆ సమయంలో అతనిపై మాస్కులు ధరించి వచ్చిన ఇరువురు వ్యక్తులు చాకుతో దాడిచేసి అతని చేతికి ఉన్న ఆరు ఉంగరాలను, సెల్‌ఫోన్‌ను దోచుకుపోయారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన గన్నవరం పోలీసులు ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టారు. ఈ నేరానికి పాల్పడింది గొల్లనపల్లికి చెందిన కలపాల సందీప్, ఆగిరిపల్లి మండలం వడ్లమానుకు చెందిన రెడ్డి పూర్ణచంద్రరావు, గొల్లనపల్లికి చెందిన పులపాక విజయ్, ఎ.కొండూరు మండలం కంభంపాడుకు చెందిన కఠారి వెంగళరావుగా గుర్తించారు. ఆ నలుగురు నిందితులను గోపవరపుగూడెం వైన్‌షాపు సమీపంలోని వెంచర్‌లో శనివారం సీఐ పి.కనకారావు నేతృత్వంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.2.65 లక్షల విలువైన ఆరు ఉంగరాలను, నేరానికి ఉపయోగించిన చాకును, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అనంతరం నిందితులను స్థానిక కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. ఐదు రోజుల వ్యవధిలోనే కేసును ఛేదించిన సీఐతో పాటు రూరల్ ఎస్ఐ కె.నాగరాజు, క్రైం ఎస్ఐ ఈ.సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ కె.రాజ్‌కుమార్, సిబ్బందిని ఆయన అభినందించారు.



నిందితులను అరెస్ట్ చూపిస్తున్న డీఎస్పీ, సీఐ

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆనంద్ శర్మ శుక్రవారం సాయంత్రం తన కుమార్తెను విజయవాడలోని ఒక ప్రైవేట్ కళాశాలలో దింపి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో అతనిని గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. గుర్తించిన స్థానికులు వెంటనే విజయవాడలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. పరిస్థితి విషమించి రాత్రి మృతి చెందారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మూలపాడు సెక్టార్ ఎస్ఐ విజయలక్ష్మి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

**ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED**
**DISTRICT OFFICE, NTR DISTRICT**

**EMPLOYMENT NOTIFICATION**

**No.Admin/Manpower/KMS 2023-24** **Dated: 02-09-2023.**

Applications are invited to recruit personnel in the cadre of Technical Assistants, Data Entry Operators and Helpers on contract basis for a period of (Two) 02 months through District Selection Committee headed by the Joint Collector, NTR District to utilize the services for procurement during Khariff 2023-24 season:

| S.No | Post | No of Posts | Eligibility Criteria |
|---|---|---|---|
| 1 | Technical Assistant | 169 | Should have a Bachelor's degree in Agriculture/Microbiology/Biochemistry/ Biotechnology/BZC (Botany, Zoology, Chemistry)/Any Bachelor's degree in Life Sciences/Diploma in Agriculture |
| 2 | Data Entry Operator | 169 | Should have a Bachelor's degree in any field Should have Good Computer Knowledge Post Graduate Diploma in Computer Application would be an advantage |
| 3 | Helper | 169 | Should possess 8th Class - 10th Class |

Age Limit:

| S.No | Post | Age Limit | | |
|---|---|---|---|---|
| | | Min | Max | Max for BC/SC/ST |
| 1 | Technical Assistant | 21 | 40 | 45 |
| 2 | Data Entry Operator | 21 | 40 | 45 |
| 3 | Helper | 21 | 50 | 55 |

*Remuneration:*
The Remuneration to the Manpower will be paid as per the existing norms. Applications for the post of Technical Assistants, Data Entry Operators, Helpers and selection procedure are available in website https://ntr.ap.gov.in/notice_category /recruitment and can also obtain from the O/o. District Civil Supplies Manager, APSCSCL, Governorpeta, Vijayawada at free of cost. Applicants should apply in the prescribed format as per the notification by enclosing relevant attested copies of certificates and send applications by Register Post or in person on or before 5.00 PM dated:18.09.2023 to the address of District Civil Supplies Manager, Mikkilineni Sudheer Babu Road, Governorpeta, Vijayawada -520002, NTR District. For further details, Contact DM Office No:7702003571.

**DISTRICT COLLECTOR**
**NTR DISTRICT**

**బ్యాంక్ ఆఫ్ బరోడా** (Bank of Baroda)
ఏలూరు బ్రాంచ్, డి.నెం.36-1-25, విజయ గ్యాస్ గోడౌన్ దగ్గర, కెనాల్ రోడ్డు, ఏలూరు, ఆంధ్రప్రదేశ్ - 534001 (ఫోన్ : 08812-230896)

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత :** మెస్సర్స్ శ్రీ కృష్ణ సీ ఫుడ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న దిగువ తెలిపిన పార్ట్‌నర్స్, రిజిస్టర్డు ఆఫీస్ : డి.నెం. 27-4-3-జి2, కాటమబ్బవారి వీధి, శ్రీ రామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ – 534202. బ్రాంచ్ ఆఫీస్ : డి.నెం.24ఎ-9-5, [illegible] ఆఫీస్ దగ్గర, అశోక్ నగర్, ఏలూరు. **పార్ట్‌నర్స్ : 1. శ్రీ పత్సమాయి సాయి వెంకట సుబ్రహ్మణ్యం వర్మ,** తండ్రి : కృష్ణంరాజు పత్సమాయి, ఇ.నెం.259, న్యూ సంతోష్ నగర్, వెంకటేశ్వర గుడి దగ్గర, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ – 500059. **2. శ్రీమతి కుంచే శ్రీ లక్ష్మి, భర్త** : వీర [illegible], ఫ్లాట్ నెం.ఎ2, [illegible] ఆఫీస్ రోడ్డు ఎదురుగా, [illegible] వారి వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ – 520013. **హామీదారులు : 1. శ్రీ పత్సమాయి సాయి వెంకట సుబ్రహ్మణ్యం వర్మ,** తండ్రి : కృష్ణంరాజు పత్సమాయి, ఇ.నెం.259, న్యూ సంతోష్ నగర్, వెంకటేశ్వర గుడి దగ్గర, సైదాబాద్, హైదరాబాద్, తెలంగాణ – 500059. **2. శ్రీమతి కుంచే శ్రీ లక్ష్మి, భర్త** : వీర [illegible], ఫ్లాట్ నెం.ఎ2, [illegible] ఆఫీస్ రోడ్డు ఎదురుగా, [illegible] వారి వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ – 520013. **(ఓవర్ డ్రాఫ్ట్ లోన్ అకౌంట్ నెం.: 76410400000298)**

**విషయము:** బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనాల్ రోడ్డు, ఏలూరు బ్రాంచ్ మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం- ఓవర్ డ్రాఫ్ట్ లోన్ అసలు మరియు వడ్డీ, మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా **తేది. 24-08-2023**న మీకు [illegible] డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. [illegible] **తేది. 22-08-2023** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణించబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తం **రూ.4,82,83,964.83** పై [illegible] + **తేది.01.08.2023** నుండి [illegible] బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. [illegible] ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**తనఖాలో ఉన్న స్థిరాస్తి వివరములు:**

**ఆస్తి-1 :** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం.475 లోని 260.5 చ.గజాల విస్తీర్ణం గల స్థలం [illegible] సేల్ డీడ్ తేది.24.05.1997, డాక్యుమెంట్ నెం.2005/1997 ప్రకారం [illegible] **హద్దులు:** [illegible]

**ఆస్తి-2 :** పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం.475 లోని 286 చ.గజాల విస్తీర్ణం గల స్థలం [illegible] సేల్ డీడ్ తేది.24.05.1997, డాక్యుమెంట్ నెం.2006/1997 ప్రకారం [illegible] **హద్దులు:** [illegible]

**ఆస్తి-3 :** పశ్చిమ గోదావరి జిల్లా, [illegible] ఆర్.ఎస్.నెం.118/1 లోని 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం [illegible] సేల్ డీడ్ తేది.18.11.2020, డాక్యుమెంట్ నెం.1531/2020 ప్రకారం [illegible] పత్సమాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ గారి పేరున గల కలదు. **హద్దులు:** [illegible]

**ఆస్తి-4 :** పశ్చిమ గోదావరి జిల్లా, [illegible] ఆర్.ఎస్.నెం.118/1 లోని 726 చ.గజాల విస్తీర్ణం గల స్థలం [illegible] సేల్ డీడ్ తేది.18.11.2020, డాక్యుమెంట్ నెం.1532/2020 ప్రకారం [illegible] పత్సమాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ గారి పేరున గల కలదు. **హద్దులు:** [illegible]

**ఆస్తి-5 :** పశ్చిమ గోదావరి జిల్లా, [illegible] ఆర్.ఎస్.నెం.118/1 లోని 736 చ.గజాల విస్తీర్ణం గల స్థలం [illegible] సేల్ డీడ్ తేది.05.03.2022, డాక్యుమెంట్ నెం.1191/2022 ప్రకారం [illegible] పత్సమాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ గారి పేరున గల కలదు. **హద్దులు:** [illegible]

**ఆస్తి-6 :** పశ్చిమ గోదావరి జిల్లా, [illegible] ఆర్.ఎస్.నెం.118/1 లోని 728 చ.గజాల విస్తీర్ణం గల స్థలం [illegible] సేల్ డీడ్ తేది.30.07.2021, డాక్యుమెంట్ నెం.2896/2021 ప్రకారం [illegible] పత్సమాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ గారి పేరున గల కలదు. **హద్దులు:** [illegible]

**ఆస్తి-7 :** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బ్లాక్ నెం.4, వార్డు నెం.8, ఫతేనగర్ గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.లు 74/పి & 76/పి లోని 24,426.80 చ.గజాల స్థలం మొత్తంలో 37.12 చ.గజాల [illegible] 1126 చ.అడుగుల [illegible] మున్సిపల్ నెం.8-4-368/23 & 24/బి-2/2212 (PTIN నెం.1190892487)లో గల నివాస ఫ్లాట్ నెం.2212 [illegible] పత్సమాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ గారి పేరున గల కలదు. **హద్దులు : తూర్పు :** [illegible] **దక్షిణం :** ఫ్లాట్ నెం.2211, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఫ్లాట్ నెం.2213.

**ఆస్తి-8 :** తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బ్లాక్ నెం.4, వార్డు నెం.8, ఫతేనగర్ గ్రామం వద్ద ఆర్.ఎస్.నెం.లు 74/పి & 76/పి లోని 24,426.80 చ.గజాల స్థలం మొత్తంలో 37.12 చ.గజాల [illegible] 1126 చ.అడుగుల [illegible] మున్సిపల్ నెం.8-4-368/23 & 24/బి-2/2213 (PTIN నెం.1190892486)లో గల నివాస ఫ్లాట్ నెం.2213 [illegible] పత్సమాయి సాయి వెంకట సుబ్రహ్మణ్య వర్మ గారి పేరున గల కలదు. **హద్దులు : తూర్పు :** [illegible] **దక్షిణం :** ఫ్లాట్ నెం.2212, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** [illegible]

తేది : 02-09-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఏలూరు బ్యాంక్ ఆఫ్ బరోడా

సాక్షి సండే క్లాసిఫైడ్స్

**EDUCATION**
■ శ్రీనివాస బిస్సెస్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940
■ Wanted a Job and Acquire Good Knowledge, Join in Four Year Degree Revolution with BA Special English, BA Economics, BA History. 9177408565
■ Wanted a Job and Acquire Good Knowledge, Join in Four Year Degree Revolution with BBA, B.Sc Electronics, B.Sc Comp, Comp Sc, B.Com Comp App 9177408565
■ Eligible for scholarships, join 4year Degree at PLNM Degree College with BBA, B.Sc Comp / Electronics, B.Com Comp App, BA Ecom/ Spel English / History. Only Few Seats Left. 9177408565

**PACKERS & MOVERS**
■ కృష్ణవేణి ప్యాకర్స్ & మూవర్స్, కృష్ణలంక, విజయవాడ. 365 రోజులు డోర్ టు డోర్ మీ ఇంటి సామానులు నమ్మకము, భద్రముగా చేరవేయుటలో నమ్మకమైన సంస్థ ✆ 99893 60758

**REAL ESTATE**
■ ఇళ్ళు, స్థలములు, ఫ్లాట్స్, అపార్ట్‌మెంట్స్, అమ్మదలచిన, కొనదలచిన వివరాలకు సంప్ర॥ లక్ష్మీ వెంకటేశ్వర రియల్ ఎస్టేట్స్, ప్రకాష్‌నగర్, VJA ప్రొ॥ నాళం వెంకట్ ✆ 87123 07232
■ గన్నవరంలో ఇళ్ళ స్థలములు కొనాలన్నా అమ్మాలన్నా రాయనగర్ నుండి మర్లపాలెం వైపు తారురోడ్డు ఫేసింగ్ 6 సెంటులలో చుట్టూ ప్రహరీతో P.M.G రేకుల నిర్మాణం అమ్మకం. ✆ 9440577206
■ తాడేపల్లి, ఉండవల్లి, మంగళగిరి మరియు రాజధాని ఏరియాలలో ప్లాట్లు అమ్మబడును, కొనబడును మరియు డెవలప్‌మెంట్‌కు తీసుకొనబడును. ఫోన్. 91774 36308

**FLAT FOR SALE**
■ విజయవాడ, భవానీపురం, 60 అ॥ రోడ్డు, 2 BHK తూర్పు, ఉత్తరం ఫేసింగ్ ఫ్లాటు అమ్మకం. పోలీస్ స్టేషన్ రోడ్డు, అప్నా బజారు సెంటర్. ✆ 93900 68779, 94405 38656.
■ గొల్లపూడి వన్ సెంటర్, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ రోడ్‌లో ఫస్ట్‌ఫ్లోర్ నందు 2 BHK ఫ్లాట్ అమ్మబడును. (2 వీలర్ పార్కింగ్ ) 30 లక్షలు ✆ 96666 94418
■ విజయవాడ దగ్గర పెనమలూరు చోడవరం రోడ్‌లో సూర్యచంద్ర ఎన్‌క్లేవ్ ప్రక్కన 2698 చ॥గ॥ అమ్మకానికి కలవు. సంప్ర : ✆ 98482 38688
■ VJA, మధురానగర్ మున్సిపల్ పార్క్ ప్రక్కన 3 BHK సూపర్ లగ్జరీ ఫ్లాట్స్. న్యూ కన్‌స్ట్రక్షన్ అన్ని సౌకర్యాలతో అమ్మకానికి కలవు. ✆ 90305 06249
■ LIC కాలనీ జయప్రకాష్ నగర్ 'O' లైన్ 4 BHK ఫ్లాట్స్ 2600 S.ft. తో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి అమ్మకానికి కలవు. రెడీ టు ఆక్యుపై ✆ 90305 06249
■ సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతి కార్ల షోరూమ్ వెనుక, [illegible] హైట్స్‌లో ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (టోటల్ ప్లింత్ ఏరియా 1431 చ.గ.) 4th Floor, 2 Flats E/F, W/F, అమ్మకం ✆ 98492 42413

**కమర్షియల్ స్థలం అమ్మకం**
తాడేపల్లి గూడెం, రైల్వే స్టేషన్ రోడ్డుకి ఆనుకొని, రిలయన్స్ డిజిటల్ ఎదురుగా 40 అ॥ల రోడ్డు ఫేసింగ్ గల 1205 చ॥గజాల కమర్షియల్ స్థలము యొక్క కనీసపు ధర రూ.9,73,00,000/- గా నిర్ణయించబడి, వేలము నందు అమ్మబడును.
98496 36969

■ పద్మజ రెసిడెన్సీ బుద్ధవరం రోడ్డు, వాసవి కళ్యాణ మండపం ఎదురుగా, గన్నవరం 2 BHK (1150 SFT) ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. గృహప్రవేశంకు సిద్ధంగా ఉన్నవి. ✆ 98666 27277
■ విజయవాడ మురళీనగర్ స్టోర్ రోడ్‌లో 3 BHK Flats గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయి.కావలసిన వారు సంప్ర : 98484 81701, 98488 33688
■ పెనమలూరు, శ్రీహరిగార్డెన్స్ West / North కార్నర్, 40 feet Roads న్యూ 3 BHK ఫ్లాట్స్ (ఫ్లోర్‌కి 1 ఫ్లాటు) ఏసి కబోర్డ్స్, కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకమునకు కలవు. ఫోన్: 99660 51786
■ 2 BHK, 3 BHK అపార్టుమెంట్లు అందుబాటు ధరకే అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ కమ్యూనిటీ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్: 98480 82879
■ విజయవాడ, పటమట, కరణం గారి బజారులో ఎన్‌టిఆర్ సర్కిల్ దగ్గర, 88 లక్షలకు కొత్త 3 బెడ్‌రూమ్ ఫ్లాట్ కబోర్డులు, గ్రిల్స్‌తో కలిపి అమ్మకం. ✆ 99084 37299
■ విజయవాడ, ప్రజాశక్తినగర్, Nice బార్ వెనుక, మహీధర ఎన్‌క్లేవ్ నందు SF-2, 2 B/R Flat, 750 Sft వెహికల్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 89194 51718
■ గన్నవరం ఎయిర్‌పోర్ట్, HCLకు అతి దగ్గరలో పురుషోత్తపట్నం రోడ్‌లో CRDA అప్రూవ్డ్ సామీరి రెసిడెన్సీలో ఆక్యుపెన్సీ సర్టిఫికేట్‌తో 2 BHK Flats అమ్మకమునకు కలవు. కొద్దిపాటి ఫ్లాట్స్ మాత్రమే ఉన్నవి. సంప్రదించండి : 98482 89275. వాచ్‌మెన్ కావలెను
■ కానూరు, సిద్ధార్థనగర్, 1st లైన్‌లో E/F, న్యూ 3BHK ఫ్లాట్స్ (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) ఫుల్లీ ఫర్నిష్డ్ ఏసి కబోర్డ్స్, కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ఫోన్: 79932 85116

**HOUSE FOR SALE**
■ గోశాల (బందరు రోడ్డు) శ్రీ సిటీ ప్రక్కన 24x36 కొలతలులో 96 చ.గ. తూర్పు ఫేసింగ్ స్థలము 10x10 రేకులషెడ్డు కరెంటుతో సహా అమ్మబడును. ధర: 14,00,000 ✆ 97043 02727
■ విజయవాడలో రూ. కోటి - కోటిన్నరలో క్రొత్త బిల్డింగ్స్, క్రొత్త 2 & 3 BHK ఫ్లాట్స్ సున్నలో బిల్డింగ్స్ వద్ద రోజుకి 8 వేలు అద్దె వచ్చు బిల్డింగ్‌తో కలిపి 25 సెంట్ల ల్యాండ్ అమ్మకం. ✆ 9346207177

**AGRI LAND FOR SALE**
■ బాపట్లజిల్లా, కొరిశపాడు (మం.), దైవాలరావూరు గ్రామంలోని యం6-81సెంట్లు వ్యవసాయ భూమి (పొలము) (Agri - Land) అమ్మబడును. సంప్ర॥ ✆ 99891 57441, 97047 96098

**PLOT FOR SALE**
■ ఈడుపుగల్లులో సెంటు 4 లక్షలు, చలివేంద్రపాలెం లో ఈస్ట్ బైపాస్ ఆనుకొని సెంటు 2,50,000కే వెంటనే ఇల్లు కట్టుకునే స్థలాలు అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 94902 21722

■ నున్న, సూరంపల్లి ఏరియాలో ప్లాట్స్/ ఇండస్ట్రియల్ / అగ్రికల్చర్ ల్యాండ్స్ కలవు. సంప్రదించగలరు. ✆ 8498996677, 89199 57129
■ విజయవాడ, విశాలాంధ్రకాలనీ, డాక్టర్స్ కాలనీ, ఠరా కాలనీ, NGO's కాలనీ, జర్నలిస్ట్ కాలనీ, ముస్తాబాద రోడ్డు వైపు, లింగమనేని, జనచైతన్య లే-అవుట్ ప్లాట్లు కొనబడును, అమ్మబడును. ✆ 98491 24206
■ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్-విజయవాడ హైవే, రామోజీ ఫిల్మ్ సిటీ సమీపంలో, బాటా సింగారంలో 220 చ॥గ॥-2 ప్లాట్స్ (సౌత్ & నార్త్ ఫేస్) అమ్మకం ✆ 94409 45089
■ విజయవాడ గొల్లపూడికి 4 కి.మీ. దూరంలో ఇళ్ళ మధ్య కరెంటు, రోడ్లు, బస్సు & సిటీ సౌకర్యాలతో తక్షణ ఇంటి నిర్మాణమునకు ఓపెన్ ప్లాట్లు అమ్మకమునకు కలవు. వివరాలకు ✆ 99494 10796
■ తాడేపల్లి హైవేకి వాకబుల్ డిస్టెన్స్ అపార్ట్‌మెంట్స్, హౌసెస్ మధ్యలో వెంటనే ఇంటి నిర్మాణమునకు అనువైన రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మకం. స్పాట్ రిజి॥. ఫోన్. 83339 16062
■ గన్నవరం-మల్లవల్లి ఇండస్ట్రియల్‌జోన్ దగ్గర 1 ఎకరాల మహాని ఫాంల్యాండ్ 30 అ॥ రోడ్డు, కాంపౌండ్‌వాల్, కరెంటు, గేట్‌వాస్ సౌకర్యంతో 100, 150, 200 గ॥ల Plots స్పాట్ రిజి॥. ఫోన్: 73372 04349. No Agents
■ రామలింగేశ్వర నగర్(యనమలకుదురు). సాయిబాబా గుడి వెనుక, ముప్పవరపు లక్ష్మీపతి రోడ్ నందు, 206 చదరపు గజముల తూర్పు ఫేస్ స్థలము అమ్మకము. 9440766825
■ జంగారెడ్డిగూడెం టౌన్ మధ్యలో ఏలూరు రోడ్ RDO ఆఫీస్ సమీపంలో 2000 చ.గ. భూమి అమ్మకానికి కలదు. స్కూల్, హాస్పిటల్, హోటల్ కు అనువైనది. నో బ్రోకర్. నం॥84999 89284.

**FOR SALE**
■ Factory for Sale : కొండపల్లి IDA నందు కెమికల్ ఫ్యాక్టరీ వేలమునకు కలదు. సంప్రదించండి ✆ 70134 39314

**SHOP FOR SALE**
■ VJA, గాంధీనగర్, ఐలాపురం హోటల్ దగ్గర, మెయిన్‌రోడ్డు ఫేస్, 200 చ.అ. షాపులు-3, 927 చ॥అ॥ షాపు-1, మంచి అద్దెలు వచ్చు కమర్షియల్ షాపులు అమ్మబడును ✆ 86606 77987

**LEASE / RENT**
■ 1500 Sq.Ft. Office Space for Lease /Rent, 2nd Floor, Doyen Chambers, Beside N.C.C. Girls Office, Timmarusu St., Bharathi Nagar,VJA ✆ 98660 61616,97049 32818
■ 12000Sft Commercial Hospital Building for Rent in Eluru, Near Old Bus Stand, Contact Cell: 9848112379.

**TO-LET**
■ బిల్డింగ్ అద్దెకు: నూజివీడు బ్యాంకు స్ట్రీట్‌లో ఫస్టు ఫ్లోర్ 3400 అ॥లు 2వ ఫ్లోర్ 2800 అ॥లు పార్కింగ్ 2000 అ॥లు గల RCC బిల్డింగ్ కమర్షియల్‌గా అద్దెకు కలదు. సంప్ర: 9848132538.

**TO LET - COMMERICAL**
■ విజయవాడ, సీతారామపురం సిగ్నల్స్ నందు 10,000 S.Ft. 5 ఫ్లోర్స్ కమర్షియల్ స్పేస్ లిఫ్ట్, ఫైర్, A/cs, HT కనెక్షన్, పార్కింగ్ సౌకర్యాలతో అద్దెకు కలదు. ✆ 83091 26301, 86391 77739

**కమర్షియల్ ప్రాపర్టీస్ ఫర్ సేల్**
విజయవాడ నగరానికి అత్యంత సమీపములో నేషనల్ హైవేకి ఆనుకొని కమర్షియల్ ప్రాపర్టీస్ ఫర్ సేల్ చదరపు గజం మీరు ఊహించని అతి తక్కువ ధరలలో సంప్ర.
పి.వి. కుమార్
9397837272
9642227272

**SERVICES**
■ Bachelor Accommodation Single / Sharing fully furnished prime location with all amenities Cont: 9392193030
■ తాకట్టులో మునిగిపోతున్న మీ బంగారు నగలని విడిపించి ఆన్‌లైన్ మార్కెట్ రేటుకే కొనుక్కుంటాం. కాల్ చేయండి: 7799119338.

**BUSINESS OFFIER**
■ మీ ఇంటి వద్దనే పార్ట్ టైం/ఫుల్ టైం గృహిణులు, విద్యార్థులు మరియు రిటైర్డ్ అయిన వారికి మంచి సదవకాశం. ✆ 88856 08139, 89776 44269
■ ప్రతి వ్యాపారవేత్త ఎదుగుదలకు గొప్ప అవకాశం. మీ వ్యాపారాన్ని సులువుగా గుర్తింపు (బ్రాండ్) పొందడానికి అనుకూలమైన అతిపెద్ద ప్లాట్‌ఫారమ్ కొరకు ఇప్పుడే సంప్రదించండి: 8143814379.

**ASTROLOGY**
■ ఉచిత జ్యోతిష్యము : వయస్సు 18 సం॥ నుండి 50 సం॥లవారికి చెప్పబడును. జ్యోతిష్యనిపుణుడు రుద్ర, నేచెప్పిన విధముగా ఆచరిస్తే నూరుశాతము కష్టాలనుండి బయటపడతారు ✆ 79933 71486

**HOME CARE SERVICES**
■ అన్నపూర్ణ హోమ్ కేర్: వంట/ఇంటి పని, పిల్లలను వృద్ధులను, పేషెంట్ లను 24 గంటలు చూసుకోవడానికి నమ్మకమైన పని వారిని మీ ఇంటి వద్దకే పంపగలము. ✆ 98481 64393

**OLD AGE HOME**
■ ఆదరణ హోం కేర్ సర్వీసెస్: అనుభవం కల్గిన ఆయాలు, నర్సులు, AP, TS ఏ ప్రాంతానికైనా (ఆడ/మగ) పని మనుషులను మీ ఇంటి వద్దకే పంపగలము. ✆ 9110518713, 8500877618

**PEST CONTROL**
■ Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

**MARRIAGE SERVICES**
■ క్రైస్తవ, హిందూ, మాలల వివాహ పరిచయ వేదిక 03-09-2023 తేది ఆదివారం సా. 5 గం. నుండి రా. 7 గం. వరకు. సిద్ధార్థ IAS అకాడమీ, మారుతీనగర్, విజయవాడ. ✆ 94412 41468.

**WANTED**
■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No.1) విజయవాడ శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను. భోజనం + వసతి కలదు. జీ. 15-16వేలు. ✆ 8247500792, 8247500683.
■ Required Experieced / Fresh Tele Callers and Field Executives for Banking Collection Agency for Vijayawada. Fixed Salary + Incentives + Petrol Alowance ✆ 87909 56430
■ Wanted Qualified Teachers for Primary Maths, Science, Social & English, Salary : 15K, S.T.R. E.M. High School ✆ 70328 50712
■ Worldfirst కొరియర్ నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్ ఫుల్‌టైం / పార్ట్‌టైం మరియు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్ర:✆77027 70217, 77027 70544
■ స్పా థెరపిస్ట్ (F) కావలెను. ఫ్రీ ట్రైనింగ్‌తో పాటు ఆకర్షణీయమైన జీతం+వసతి+ఇన్సెంటివ్స్ పొందండి. వయస్సు: 30 సం॥ లోపు. ప్లేస్: హైదరాబాద్. వివరాలకు 84649 77776
■ విజయవాడ సిటీ మరియు చుట్టుప్రక్కల 2, 3 & 4 B/R ఫ్లాట్స్ మరియు ఎగ్రవందనం ప్లాట్లు మరియు ఇన్సూరెన్స్‌లు చేయుటకు ఏజెంట్లు కావలెను. జీతం + కమీషన్. 98663 62839
■ Join as Govt. LIC Agent earn Rs. 15,000 pm + Stipend P/Full time. Vehicle & Housing Load, Qul : SSC to B.Tech, Age : 21 above ✆ 98858 23566
■ MEENAXY PHARMA(P) Ltd, Wanted Accountant-01, Sales Executives-2, MBA Marketing-4 at Hyderabad. ✆ 90005 95965, 96183 50980.
■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు. హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
■ విజయవాడ, మొగల్‌రాజపురం లోని ప్రముఖ స్వీట్ షాప్ నందు పని చేయుటకు సేల్స్ గర్ల్స్ కావలెను. సంప్రదించండి. ✆ 9052 88 22 99
■ VJA ఏలూరు రోడ్డు సీతారామపురం సిగ్నల్స్ & రాఘవయ్య పార్క్ దగ్గర హాస్పిటల్లో పనిచేయుటకు సె॥గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, జీతం + PF + ESI ✆ 94925 68685
■ Vjaలో నూతనముగా ప్రారంభించే షాంపూ కంపెనీ నందు ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలలో వర్క్ చేయుటకు మార్కెటింగ్ Executives, డ్రైవర్స్ కావలెను ✆ 9391492620
■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలో లేడీ టెలికాలర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ✆ 81067 66685
■ VJA లో భవానీపురం, పైపులరోడ్ M.G.రోడ్ మహానాడు (ఆటోనగర్) అనుభవము గల సె॥గార్డ్‌లు, ఆయాలు పనిచేయుటకు కావలెను. అ॥ 10th ఆపైన, వ॥ 45, డ్యూటీ 12 గం.లు మంచిజీతం. ✆ 9951387899
■ విజయవాడ రూరల్, చుట్టుప్రక్కల సమీపంలో 2,499 to 16,499 రూ.ల రేటు గల వెంచర్లను మార్కెటింగ్‌కు అనుభవం గల యువతులు టీమ్ లీడర్లుగా కావలెను. లీడ్స్ మేము ఇస్తాం. 93926 02024
■ Wanted Primary Mother Teachers & Vice Principal to Organise Study Hours of VIII, IX, X. Spoken English Must. Salary: Negotiable. ✆ 9394 772 624.
■ రామలింగేశ్వర నగర్, ఐశ్వర్యాంబికా మెడికల్ షాపులో పని చేయుటకు అనుభవం కలిగిన వారు వెంటనే సంప్రదించండి. ✆ 99855 25599
■ సెక్యూరిటీ గార్డ్స్, ఆయాలు : విజయవాడ, ఆటోనగర్, సింగ్‌నగర్, బందర్ రోడ్డులలో పనిచేయుటకు కావలెను. ✆ 93982 32899, 79817 83436
■ వ్యాన్ డ్రైవర్స్ కావలెను. & టెలికం టవర్స్ వర్క్ చేయుటకు 7th to డిగ్రీ, ITI డిప్లొమో చదివిన యువకులు కావలెను. ✆ 6304 122 991
■ సేల్స్, మార్కెటింగ్-అపర్ణ ఇండస్ట్రీస్ నందు అన్ని సైజులలో మార్బుల్స్,DPS, స్టార్టర్స్ తయారు చేయబడును. డీలర్స్‌కు, ఏజెన్సీలకు, కన్‌స్ట్రక్షన్, ఎలక్ట్రికల్ వర్క్స్ వారికి ఆహ్వానం. జిల్లానందు మార్కెటింగ్ ఏజెంట్స్‌కు మంచి జీతం & కమీషన్ ✆ 99482 17701
■ నందిగామ & VJA మా సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు వాలెట్ డ్రైవర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, సెక్యూరిటీ గార్డులు, ఆయాలు, వార్డు బాయ్స్, హౌస్ కీపర్స్ కావలెను. ✆ 89194 17824, 81788 18122
■ నక్కలరోడ్‌లోని దంతవైద్యశాల నందు పనిచేయుటకు అసిస్టెంట్లు కావలెను. సంప్రదించాల్సిన ఫోన్ ✆ 98496 79454
■ గుంటూరు హోమ్ హెల్త్ కేర్ సర్వీసెస్. శ్రీమంతుల ఇళ్ళలో పేషెంట్స్‌ను చూసుకొనుటకు ఆడ మగ స్టాఫ్ కావలెను. జీ. 15000/- to 25,000/- ఫ్రీఫుడ్+రూమ్. 9866781118, 9010996160
■ శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నందు వర్క్ చేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ - 10 (M/F) కావలెను. Qlf : డిగ్రీ, Exp. 0-1 Year. విజయవాడ, Eswar (BM). ఫోన్ : 78937 94515
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 8573633520, 8059633520.
■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/ నర్సులు కావలెను. జీతం: 18000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd ఫోన్ : 9866568882, 9963489861.
■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (APNo.1) హైదరాబాద్ లో శ్రీమంతుల ఇండ్లలో ముసలివారికి సేవచేయుటకు M/F కావలెను, భోజనం+వసతి, జీతం 15 -16వేలు, ఫోన్ : 9618802390, 9912611122
■ గ్రామీణ ప్రాంతాలలో ప్యూరిఫైడ్ వాటర్ ప్రముఖ సంస్థలో పనిచేయుటానికి సిబ్బంది కావలెను. అర్హత: ఎలక్ట్రీషియన్ / డిగ్రీ, స్థానిక జిల్లా వారికి ప్రాధాన్యత. ఫోన్ : 8143801441
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీ. 18K. ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్ : 9848571888
■ కృష్ణలీల్స్ కాకు.VIPఇండ్లలోపెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ. 12000-35000/- ఫ్రీ రూమ్+ భోజనం. Hyd ఫోన్ : 9391753308
■ Wanted Hotel Receptionist for Hotel SK Riverfront, One Town, Vijayawada. Contact: 9985699990
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 8885483421

**FACULTY TEACHERS**
■ WANTED Maths & English Teachers immediately for H,C, Cont directly Vamsi High School, Undavalli Centre. Ph: 9848166010, 9848188610.

**గమనిక**
[illegible]